క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి

బోనకల్: కేజీబీవీలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు కోరారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో సోమ వారం జరిగిన సమావేశంలో వారు మాట్లా డుతూ.. గత 2 నెలలుగా ఉపాధ్యాయులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని తక్షణమే వేతనాలను విడుదల చేయాలని కోరారు. అదే విధంగా భోజన బిల్లులను విడు దల చేయాలని, హెల్త్ కార్డులు, కేర్ టేకర్స్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, రమేష్, కమలవాహిని, రాణి, వసుంధర, కవిత, లావణ్య, రత్నమాల తదిత రులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కొణిజర్ల: మండలంలోని గుబ్బగుర్తి, అం జనాపురం గ్రామాల్లో సోమవారం కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కొణిజర్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అసం క్రమిత వ్యాధుల పరీక్ష, బీపీ, షుగర్ పరీక్షలు, అనీమియా, చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడు తున్న పలు సంక్షేమ పథకాలు గురించి భారీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది మధుసూదనరావు, తులసి, ఉమాదేవి, ఆశా కార్యకర్తలు, కొణిజర్ల హెచ్‌పీ గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

'తొలిమెట్టు' అమలు చేయండి

కొణిజర్ల: అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ల్లో అమలు చేస్తున్న తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వ హించాలని అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె.రవికుమార్ సూచించారు. మండలంలోని పల్లిపాడులో నిర్వహించిన కాంప్లెక్స్ ఉపాధ్యా యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ అమలులో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ముందుందన్నారు. ఈ సంద ర్భంగా ఆయన ప్రతి పాఠశాలలో అమలవు తున్న పద్ధతులు, ఉపాధ్యాయుల బోధన తీరును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోదుగు శ్యాంసన్, కాంప్లెక్స్ హెచ్ ఎం కె.సుజాత, కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

ఎర్రుపాలెం: మండలంలోని రామన్నపాలెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచే స్తున్న పలువురు బదిలీ ఉపాధ్యాయులకు సోమవారం స్థానికులు శాలువాలతో సత్కరిం చారు. పాఠశాల హెచ్ఎం దేవరకొండ వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయులు నారాయణదాసు, కృష్ణ మూర్తిలకు శాలువాలతో సన్మానించి.. వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరావు, ఎస్ఎంసీ చైర్మన్లు బొబ్బిళ్ళపాటి మోషే, కాంగ్రెస్ నాయకులు బాబురావు, సందీప్, సిబ్బంది ఉన్నారు.

శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

మధిర: మధిర పట్టణంలోని వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్ర మంలో మధిర మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, నవిత, ఎన్నారై యశ్వంత్ చౌదరి, సారిక దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు వేముల తిరుపతిరావు ఆధ్వ ర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త మల్లాదివాసు కుటుంబాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ నరసింహారావు, డోకుపర్తి సత్యంబాబు, రమేష్, కొల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంసెట్ మెటీరియల్ వితరణ

కారేపల్లి: కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పర్చాల్రస్టు చైర్మన్ పట్టాభిరామారావు, ప్రముఖ వైద్యురాలు విజయలక్ష్మి దంపతులు రూ.25వేల విలువ గల ఎంసెట్ మెటీరియల్‌ను ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలానికి సోమవారం అందిం చారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు, లైబ్రేరియన్ మోహన్, అధ్యాపకులు జయప్రకాశ్, మల్లిక, దుర్గాప్ర సాద్, వనిత, పార్థసారథి, రమ, లక్ష్మీనారాయ ణ, యాకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మిస్ట్ కళాశాలలో వర్క్‌షాప్

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఇం జనీరింగ్ కళాశాలలో సోమవారం బీటెక్ విద్యా ర్థులకు అడ్వాన్స్‌మెంట్ ఇన్‌డేటా విజువలైజేషన్ అంశంపై జరిగే వర్క్‌షాప్‌ను ప్రిన్సిపాల్ చల సాని హరికృష్ణ ప్రారంభించారు. ట్రైనర్ జి.సం దీప్ విద్యార్థులకు నైపుణ్యం పెంపొందించే అం శాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఇం జనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, పి.మహే శ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కొక్కొ.. రొక్కో!

గంధసిరి రోడ్డులో వ్యవసాయక్షేత్రంలోని నాటు కోళ్లకు దాణా వేస్తున్న దంపతులు



లాభదాయకంగా నాటుకోళ్ల పెంపకం
- 100కోళ్లతో మొదలై నాలుగువేల వరకు..
- నికరదాయం పొందుతున్న రైతు దంపతులు

రైతుకు వెన్నుదన్నుగా ఆదుకునేది వ్యవ సాయం. రైతే రాజు అన్న నానుడి ఆధారంగా ఓ యువదంపతులు వ్యవసాయంపై మక్కువ చూపుతున్నారు. అన్ని రకాల పంటలు పండి స్తున్నప్పటికీ ఇప్పుడున్న పెట్టుబడులకు ధీటు గా ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయంగా మరో ఆలోచన వారికి వచ్చింది. వ్యవసాయం లో రూ.వేలు, లక్షలు పెట్టుబడులు పెట్టి వివిధ పంటలు వేసినా చివరికి గిట్టుబాటు ధరలేక అప్పులే మిగులుతున్నాయని వాపో తున్నారు. మూడేళ్ల కిందట వచ్చిన ఆలోచన ఇప్పుడు విజయవంతం అవుతుందని సం తోషం వ్యక్తం చేస్తున్నారు. వంద కోళ్లతో మొదలై.. నాలుగువేల వరకు నాటు కోళ్ల పెంపకంతో ఆదాయం పొందు తున్నారు.. ఈ దంపతులు.

ముదిగొండ: వినూత్నమైన ఆలోచనలు, మనోబలంతో ముందుకెళ్తే ఏ రంగంలోనైనా రాణించవచ్చనడానికి నిదర్శనం ఈ యువ జంట. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం, కమలాపురం పంచాయతీలోని అయ్య గారిపల్లికి చెందిన కురుగుంట్ల ప్రవీణ్‌రెడ్డి, సంధ్యారాణి దంపతులు గత10ఏళ్ల నుంచి వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. ప్రవీణ్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి కుటుం బం చిన్నప్పటినుంచి వ్యవసాయంపైనే ఆధారపడి జీవించేవారు. ఈ క్రమంలో ప్రవీణ్‌రెడ్డి వ్యవసాయం మీద మక్కువతో తనకు ఉన్న 8 ఎకరాలతో పాటు మరో 14 ఎకరాలు కౌలుకు తీసుకుని మిరపతోట, మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేపట్టారు. దానిలో భాగంగా ఒక ఎకరంలో కోళ్లఫాం ఏర్పాటు చేసుకొని ఇనపజాలీలు, చుట్టూ తెరలు వేసి, ఆరు బయట తిరుగాడే పద్ధతిలో నాటు కోళ్లను పెం చుతూ.. లాభం ఆర్జిస్తున్నారు.

ప్రత్యామ్నాయం ఆలోచనతో..



పదేళ్ల నుంచి వివిధ పంటలు వేసి సాగు చేపడుతున్నాం. నాటుకోళ్లు, గిరిరాజు, టీమ కోళ్లు, కడక్‌నాథ్‌కోళ్లు, పందెం కోళ్లను సాది అమ్ముతున్నాం. గంధసిరి రోడ్డులో రహదారికి పక్కనే ఐదుఎకరాలు ఉండగా.. అందులోని ఒక ఎకరం భూమిలో నాటు కోళ్లు పెంచేందుకు రెండు గదులు, కోళ్లకు షెడ్లు, అవి విశాలంగా తిరిగేందుకు జాలీలు, తెరలతో పాటుగా.. చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. వ్యవసాయం కంటే మెరుగ్గా ఉండడంతో దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. కోళ్ల పెంపకాలపై ప్రభుత్వం దీనిపై రుణాలు మంజూరు చేస్తే బాగుంటుంది.

– కురుగుంట్ల ప్రవీణ్‌రెడ్డి, రైతు, అయ్యగారిపల్లి

100కోళ్లతో మొదలై.. నాలుగు వేలకు..

మొదట 100 కోళ్లతో పెంపకం చేప ట్టగా, నేడు 4 వేల వరకు చేరుకుంది. నాలుగు దశలుగా కొనుగోలు చేసిన 4వేల కోడి పిల్లల కొనుగోళ్లకు, దానాకి, మొత్తం రూ.8 లక్షల ఖర్చు అయ్యింద న్నారు. మొదటి దశలో ఎదిగిన 500కోడి పిల్లలు, ఒక్కొక్కటి 2కిలోల వరకు ఎదిగిన వాటిని కిలో రూ.350 లకు విక్రయించగా మంచి ఫలితాలు వచ్చాయని ఆశా జనకంగా ఉండడంతో అంచలంచెలుగా 4వేల వరకు కోళ్లను పెంచుతున్నాము. వీటి కోసం కూర గాయలు, మొక్కజొన్న, సోయతో కలిపి దానా పెడుతున్నాం. కోళ్లు ఆరోగ్యవంతంగా ఉంటు న్నాయి. ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారు. పెంపకం లో పెట్టిన పెట్టుబడులు వస్తున్నాయని, పూర్తిస్థా యిలో విక్రయాలు జరిగితే అధిక శాతం లాభాలు ఉంటాయని రైతు దంపతులు ప్రవీణ్‌రెడ్డి, సంధ్యా రాణిలు తెలిపారు.

'అయోధ్య' అక్షింతలు పంపిణీ



మధిర: అక్షింతలు పంపిణీ చేస్తున్న గుర్రం ప్రమీల



కల్లూరు: ఖాన్‌ఖాన్‌పేటలో సీతారాముల విగ్రహాలు, అక్షింతలు ఊరేగింపు

మధిర/ఎర్రుపాలెం: అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను సోమవారం నుంద రయ్య నగర్, వైరా మెయిన్ రోడ్డులో ఇంటింటికీ పంపిణీ చేశారు. శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేం కటేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షురాలు గుర్రం ప్రమీల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి అక్షింతలు అందించారు. అదే విధంగా మండలంలోని రాజుల దేవరపాడు, ఎర్రుపాలెం, సత్యనారాయణపురం తదితర గ్రామాలకు సోమవారం నిర్వహించిన అయోధ్య అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో భక్తు లు పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో ఎర్రుపాలెం సహసం యోజక్ పింగళి శ్రీనివాసరావు, కాజా శ్రీదేవి, మేడా అంజని, అమ రా శ్రీజ, తాళ్లూరి శ్రీలత, ధీరావత్ మాధవి, భక్తు లు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నర్సింహారావు, జమ లాపురపు కమలాకర్ బాబు, సాంబశివరావు, చం ద్రమౌళి, వెంకట్రావమ్మ, రజిత పాల్గొన్నారు.

కల్లూరు/తల్లాడ: కల్లూరు పంచాయతీ పరిధిలోని ఖాన్‌ఖాన్‌పేటలో సోమవారం అయోధ్య అక్షింతల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రామా లయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాములవారి ఉత్సవ విగ్రహాలను, అక్షింత లను ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో తీసుకెళ్లారు. అదే విధంగా తల్లాడ పట్టణంలో అయోధ్య అక్షింతలను ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు. స్థానిక హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వా మి దేవాలయం వద్ద ముందుగా పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పూచి, శ్రీను, రవికుమా ర్, కాళిదాసు, జగదీష్, హనుమంతరావు, బాలాజీ, శివాజీ, శ్రీనివాసరావు, మోహన్‌రావు, నారాయణ రావు, నగేష్, నరసింహారావు, భాస్కర్‌రావు, సతీష్, భద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, భద్రరాజు, రామయ్య, నెహ్రూ, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను మండల కేంద్రంలో శివాలయం, రామాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇం టింటి తిరిగి పంపిణీ చేశారు. రామాలయం నుంచి ఊరేగింపుగా తిరుగుతు అక్షింతలు రామమందిర నిర్మాణ విశిష్టతను తెలియజేసే కరపత్రాలను, శ్రీరాముని ఫొటోలను అందించారు.

వినతుల వెల్లువ..

కస్టోడియన్ భూ సమస్యలు పరిష్కరించాలని పొంగులేటికి వినతి..



మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేస్తున్న గిరిజన నాయకులు



ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

కల్లూరురూరల్: మండలంలోని హనుమతండా, చంద్యతండా, గనియా తండా, లక్ష్మాతండాల్లో గత 70 సంవత్సరాలుగా దీర్ఘకాలిక సమస్యగా ఉన్న కస్టోడియన్ భూ సమస్యలు పరిష్కరించాలని కోరు తూ.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డికి గిరిజన నాయకులు సోమవారం విన తిపత్రం అందజేశారు. ఏళ్లుగా తాము ఈ భూము ల్లో సాగుచేస్తున్నప్పటికీ.. తమకు ఆ భూములపై ఎటువంటి హక్కులు లేకుండా పోయాయన్నారు. తమకు న్యాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో సర్పంచ్ ధరా వత్ మోహన్ నాయక్, గిరిజన నాయకులు కె.రవికు మార్, బి.చందు, బి.లాల్ సింగ్, జి.ప్రసాద్, బి.శివాజీ, బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు రాందాస్‌నాయక్‌కు వినతి ..

కొణిజర్ల: భూములు అవసరం లేకున్నా.. తమ భూములను అధికారులు లాగేసుకోవాలని చూస్తు న్నారని రైతులు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. మండలం లోని అంజనాపురం గ్రామంలో ఓ ప్రైవేట్ కంపెనీ వారు నిర్వహిస్తున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ కోసం అసైన్డ్ భూమి సేకరించిన అధికారులు తిరిగి గత నెల 28న రెండో సారి భూ సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చి తమ భూములు లాక్కోవాలని చూస్తున్నా రని, మేమంతా ఆ భూములపైనే ఆధారపడి జీవి స్తున్నామని తెలిపారు. తమ సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, రైతు సం ఘం నాయకుడు యర్రాబాబు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

సత్తుపల్లిరూరల్: మండలంలోని గౌరిగూడెం డబుల్ బెడ్‌రూం కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని సోమవారం సీపీఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ కు వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం 90 ఇళ్లు నిర్మించి ఇప్పటి వరకు సీసీరోడ్లు, డ్రైయినేజీలు నిర్మించలే దని, ఇంటి పట్టాలు ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కాలనీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృ ష్ణ, వెంకట్రామ్, మహేష్, బాలాజీ, పార్వతి, నాగ మణి, సంధ్య పాల్గొన్నారు.

క్రైస్తవుల అభ్యున్నతికి స్వతంత్ర క్రైస్తవ కమిటీ పోరాటం



స్వతంత్ర సంఘాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కల్లూరు: క్రైస్తవుల అభ్యున్నతికి స్వతంత్ర క్రైస్తవ కమిటీ సంఘం పోరాడుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెవ. పి.ఎనోష్‌కుమార్, ఉపాధ్యక్షుడు నిర్మల్‌కుమార్, కార్యదర్శి కెనడి రాజు తెలిపారు. సోమవారం కల్లూరులోని టీజీఎం పర్సిత్ సెంటర్‌నం దు ఏఐసీసీ మండల అధ్యక్షుడు బ్రదర్ తేళ్లూరి సం జీవరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఐసీసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తేళ్ళ ఎబినేజర్, ప్రధాన కార్యదర్శిగా మోదుగు పరంజ్యోతి, ఉపాధ్యక్షుడిగా పెరుమాళ్ళ దయాకర్, సంయుక్త కార్యదర్శిగా దొండపాటి సమ ర్పనపాల్, కోశాధికారిగా కట్ట మహేష్, ప్రచార కార్య దర్శిగా గొడిసేరు జీవన్‌కుమార్, గౌరవ సలహాదారు లుగా బ్రదర్ సంజీవరావు, కార్యవర్గ సభ్యులుగా అదూరి రాజశేఖర్, జీవీ దానన్న, నాచిముత్తు సుం దర్ రాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ జిల్లా కార్యదర్శి ధర్మాసి బాలరాజు, మీడియా అధ్యక్షులు దాసరి డేవిడ్‌రాజు, పీడీ దాసు, ఐదు మండలాల పాస్టర్లను పాల్గొన్నారు.

శ్రీగోదాదేవికి సారె..

సత్తుపల్లిటౌన్: ధనుర్మాసం 23వ పాశురం సం దర్భంగా పట్టణంలోని శ్రీగీతాజ్ఞాన మందిరం లో గల శ్రీపార్థసారధిస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని రంగవల్లు లతో చిత్రీకరించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, గాజులు, పండ్లతో సారెను సమర్పించి పూజలు నిర్వ హించారు. బృందావన పాశురాన్ని అర్చకులు కృష్ణచైతన్య వివరించారు. ముందుగా సారెతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఏవూరి పురుషోత్తం, గుడివాడ వెంకటేశ్వరరావు, కొనకళ్ల శంకర్ రావు, శారద, పద్మనాభుని మోహిని, శ్రీవేంక టేశ్వరస్వామి మాలాధారణ భక్తులు తదితరు లు పాల్గొన్నారు.

శాంతమ్మ కుటుంబానికి కూనంనేని పరామర్శ

చింతకాని: మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెం దిన సీపీఐ నాయకురాలు కొల్లి శాంతమ్మ కుటుంబాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భం గా శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంత రావు, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేం దర్‌రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, తాటి వెంకటే శ్వర్లు, ఏపూరి లలితాదేవి, మహిళా నాయకు రాలు నిర్మల, మండల కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గోపాలరావు, మహే ష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎం పీపీ పూర్ణయ్య, కొదుమూరు సర్పంచ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన యోగా పిరమిడ్ కేంద్రం ప్రారంభం

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామం లో సోమవారం ధ్యాన యోగా పిరమిడ్ కేంద్రా న్ని సర్పంచ్ మారెళ్ల మమత ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శాఖాహారం తీసుకోవడం వల్ల అనేక ఉపయో గాలున్నాయని తెలిపారు. ఎటువంటి రోగాలకు తావు లేకుండా ఆరోగ్యంగా బలిష్టంగా ఉంటార న్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శోభారాని, జ్యోతి, మారెళ్ల మల్లికార్జున్‌రావు, పొన్నం కృష్ణయ్య, తుమ్మలప ల్లి రమేష్, యల్లంకి వెంకటయ్య, తాళ్ల జోసఫ్, శాందీవులు, అపతి రామారావు, మారెళ్ల వెంక టయ్య, దుగ్గినేని గోపయ్య పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణంపై వివాదం

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురం క్రాస్ రోడ్డు సమీపంలో ఆర్అండ్‌బీ రహదారి స్థలంలో నిర్మించిన ఓ ఇంటిని తొలగించే క్రమంలో సోమవారం వివాదం చోటు చేసుకుం ది. రహదారి పక్కన ఉన్నటువంటి ఆర్అండ్‌బీ స్థలంలో ఓ ఇంటిని నిర్మించుకుని ఓ కుటుంబం కొన్నేళ్లుగా నివాసం ఉంటుంది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ ఇంటిని తొలగించేందుకు ఆర్అండ్‌బీ అధికారులు రావడంతో.. సమాచారం తెలుసు కున్న ఒక రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్తలు ఆ ఇంటిని తొలగించకుండా అడ్డుకోవటంతో ఆందోళన నెలకొంది. ప్రత్యర్థి పార్టీకి చెందిన నాయకుల ఒత్తిడి వలనే ఇంటిని తొలగించేం దుకు అధికారులు వచ్చారని బాధిత కుటుంబస భ్యులు వాపోయారు. దీనితో కొద్దిసేపు అక్కడ వివాదం నెలకొనటంతో పోలీసులు రంగప్ర వేశం చేసి ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము ఇంటిని తొలగించేందుకు వచ్చ మని ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



జేవీఆర్ ఓసీ ఇన్‌చార్జ్ పీఓ నర్సింహారావుతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి సింగరేణిలో జీకేఆర్ కం పెనీ ఓబీ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు స్థానిక జేవీఆర్ ఓసీ కార్యా లయం ఎదుట నిరసన చేపట్టారు. వీరికి ఎమ్మెల్యే, దయానంద్‌లు మద్దతు తెలిపి కార్మికుల సమస్య లను ఇన్‌చార్జ్ పీఓ. నర్సింహారావుకు వివరించారు. కార్మికులకు పెద్ద మొత్తంలో వేతనాలు, పీఎఫ్ బకాయిలు ఉన్నందున.. జీకేఆర్ కంపెనీకి సంబం ధించిన రూ.50 లక్షల బిల్లులను సింగరేణి యాజమాన్యం కార్మికుల పీఎఫ్‌కు జమచేయాల న్నారు. ఈనెల 12 లోగా వేతనాలు ఇవ్వకుంటే సిం గరేణి పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు. సింగరేణిలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు, కాం ట్రాక్ట్ పనులు ఇవ్వాలని, ఎక్కువ లారీలు ఉన్న వారికి కాకుండా ఒకటి, రెండు లారీలు ఉన్న స్థానికులకే బొగ్గు లోడింగ్ రవాణాలో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి కంపెనీ కార్మికులకు పీఎఫ్ చెల్లిస్తున్న విధంగా జీకేఆర్ కం పెనీ కూడా ఇవ్వాలని అధికారులను కోరారు. ఇటీ వల వీటీసీ శిక్షణ పొందుతున్న ఇద్దరు యువకులు పనులు చేస్తూ గాయపడ్డారని.. అసలు శిక్షణ పొం దుతున్న వారితో పనులు ఎందుకు చేయిందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జేవీఆర్ ఓసీలో అవుట్ సోర్సింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ రాజకీయ పార్టీ కండువా కప్పుకొని తిరిగే వాళ్లను వెంటనే తొలగిం చాలని డిమాండ్ చేశారు. కాగా ఈ విషయాలను సింగరేణి జీఎం, పీఓల దృష్టికి తీసుకెళ్తానని, జీకే ఆర్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ పీఓ. నర్సింహారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, ఎండీ కమల్‌పాషా, పింగళి సామేలు పాల్గొన్నారు.

దరఖాస్తులు జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలి



వైరా: ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్

వైరా: అభయహస్తం ఆరు గ్యారంటీల పథకం లబ్ధికోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అం దించిన దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్‌లైన్ చేయాలని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. సోమవారం వైరా మున్సిపల్ కార్యాల యంలో ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఎటు వంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

8వేల దరఖాస్తుల ఆన్‌లైన్

తల్లాడ: మండలంలో నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 8వేలకు పైగా దరఖాస్తులకు ఆన్‌లైన్ పూర్తైందని తల్లాడ తహ సీల్దార్ వి.రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం తల్లాడలో ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 19,758 దరఖాస్తులు వచ్చాయని, వీటిని 36 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఆన్‌లైన్ చేస్తున్నారని తెలిపారు.

కల్లూరురూరల్: మండలంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో 25,537 దరఖాస్తులు రాగా.. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ రవికుమార్ పర్య వేక్షి స్తున్నారు. కల్లూరు మండలానికి 38 మంది కంప్యూ టర్ ఆపరేటర్లను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఈ నెల 12వ తేదీ లోపు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అధికారు లు సమాయత్తమవుతున్నారు.

14న ముగ్గుల పోటీలు

మధిర: మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో ఈ నెల 14న మధ్యాహ్నం 2 గంటల నుంచి మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వ హించనున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫారాలను ఈ నెల 13న సాయం త్రం 5 గంటలలోగా ముగ్గులు వేసి కమిటీ వారికి అందించాలన్నారు. ఎంపిక చేయబడిన ముగ్గులను మాత్రమే పోటీలకు అనుమతించడం జరుగుతుం దని.. ఎంపికైన మహిళలకు రంగులు ఉచితంగా అందజేస్తామని, గంటన్నరలోగా ముగ్గులు వేయా ల్సి ఉంటుందని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయ మైన బహుమతులు ఉంటాయని.. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు పల్లిపాడులో..

కొణిజర్ల: ఈ నెల 10వ తేదీన పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్, సంతూర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు యూత్ అధ్య క్షుడు తాటిపల్లి సుధీర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ఫ్రెండ్స్ యూత్ మందిరం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని.. విజేతలకు ప్రథ మ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మరో పది కన్సోలేషన్ బహుమతులను 2021 మిసెస్ ఇండియా రన్నరప్ డాక్టర్ ఎంఎ పర్హా (ఖమ్మం) చేతుల మీదుగా అందజేయడం జరుగు తుందన్నారు.

విచారణ నిర్వహించాలి

బోనకల్: ఉపాధిహామీ పథకంలో జరిగిన అవకత వకలపై విచారణ నిర్వహించాలని గ్రామస్తులు ఏపీఓ కృష్ణకుమారి దృష్టికి తీసుకెళ్లారు. సోమ వారం మండలంలోని ఆళ్లపాడులో నిర్వహించిన గ్రామసభలో.. ఫీల్డ్‌అసిస్టెంట్ నియామకంలో అక్ర మాలు జరిగాయని సీనియర్లను కాదని తమకు ఇష్ట మైన వారిని పంచాయతీ తీర్మానం ద్వారా నియ మించారని ఎంపీటీసీ శ్రీదేవితో పాటు గ్రామస్తులు పారా వెంకటమోహన్, బుంగా రాములు, తోటకూర వెంకటేశ్వర్లు, కందుల పాపారావు ఆరోపించారు. ప్రస్తుతం జరిగిన పనుల్లో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయని, పనిచేయని వారికి మస్టర్లు వేశారని.. పనిచేయని ప్రాంతంలో కూడా పనిచేసినట్లు బోర్డులు పెట్టారని తెలిపారు. మొక్కల సంరక్షణ పట్టించుకోకపోవడంతో అనేక మొక్కలు చనిపోయాయన్నారు. గ్రామసభ ఏర్పాటు చేసినట్లుగా గ్రామస్తులందరికీ ఎందుకు తెలియపరచలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

వైరా: మండలంలో పనిచేస్తూ పదోన్నతి, బదిలీలపై వెళ్లిన పలువురు ఉపాధ్యాయులకు సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా పని చేసిన బల్లా రం గారెడ్డి, పదోన్నతిపై ఎర్రుపాలెం మండలానికి బదిలీ కాగా ఆయనను ప్రస్తుత హెచ్ఎం మాధవ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనం తరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ రంగారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వరప్ర సాద్‌రావు, స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యద ర్శి షేక్ మన్సూర్, పెనుగొండ ఉపేందర్‌రావు, టీపీ టీఎఫ్ బాధ్యులు రాంబాబు, ఉపాధ్యాయులు రామకృష్ణ, చంద్రశేఖరరావు, మాధవరావు, షఫీ, భాస్కరరావు, పద్మావతి, తులిసమ, రోజా మేరి, కనకమ్మ, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

కారేపల్లి: మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామా నికి చెందిన శతాధిక వృద్ధురాలు కొమ్ము ఆకుమం చమ్మ (101) సోమవారం మృతి చెందారు. ఈమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కాగా.. వృద్ధురాలు ఆకుమంచమ్మ మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, నాయకులు బలయ్య, హర్యానాయక్, సాయి, రాజేష్, నాగేశ్వరరావు, గొడుగు వీరభద్రం, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించాలి

ఎర్రుపాలెం: పోలీస్ కేసులతో సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న తొలి, మలి ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని అప్పటి తెలంగాణ జేఏసీ మండల కన్వీనర్ కర్నాటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రక టనలో కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రారం భించాలని కోరారు. ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లలో ఉన్న ఉద్యమ కారుల జాబితా ఆధారంగా చేసుకుని అర్హులను గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

క్రికెట్ పోటీల పోస్టర్లు ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి

వైరా: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వైరాలోని అయ్యప్పస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ వైరా వారి ఆధ్వర్యంలో నిర్వహించే వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్లను సోమ వారం వైరా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, సయ్యద్ అన్వర్, గుడిదేవల్లి కిషోర్, బొల్లం గోపీచంద్, పఠాన్‌జాన్‌పాషా, నిఖిల్, తిరుపతిరావు, జీవన్, విజయ్, సాయి, నోయల్, వజ్రం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ..

పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను కేంద్ర మాజీ మంత్రి జి.రేణుకాచౌదరి సోమవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయడంతోనే అన్ని స్థానాల్లో అభ్యర్థులు గెలుపొందారన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా కష్టపడి పనిచేసి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నాగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.